W W W.EPAPER.MAHADAILY.COM
# మహా పత్రిక

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
7-1-2026



## 18న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం రాక

**ఖమ్మం, మహా:** సిపిఐ శతాబ్ది ఉత్సవాలకు ముఖ్యమంత్రి రేవంత్ భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా జనవరి 18న జరిగే బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకాను న్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు ఎస్ఆర్అండ్ బీజిఎన్ ఆర్ కళాశాల మైదానంలో జరిగే బహిరంగ సభలో రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగిస్తారు.

04



02

## రైతులకు పుష్కలంగా యూరియా

జిల్లాలో యూరియా స్టాక్ పై దుష్ప్రచారాలను రైతులు నమ్మవద్దని, జిల్లాలో యాసంగి సాగుకు అవసరమైన మేర స్టాక్ పుష్కలంగా అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేసేందుకు అన్ని మండలాల్లో సమగ్ర చర్యలు చేపట్టామని, మార్క్ ఫెడ్ ద్వారా యూరియా నిల్వలను ప్యాక్స్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు), ప్రైవేట్ డీలర్ల వద్ద అందుబాటులో ఉంచి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు.



## నేడు ఖమ్మంకు కేటీఆర్

జిల్లాలో యూరియా స్టాక్ పై దుష్ప్రచారాలను రైతులు నమ్మవద్దని, జిల్లాలో యాసంగి సాగుకు అవసరమైన మేర స్టాక్ పుష్కలంగా అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేసేందుకు అన్ని మండలాల్లో సమగ్ర చర్యలు చేపట్టామని, మార్క్ ఫెడ్ ద్వారా యూరియా నిల్వలను ప్యాక్స్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు), ప్రైవేట్ డీలర్ల వద్ద అందుబాటులో ఉంచి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు.




09

## కబడ్డీ...కబడ్డీ...కబడ్డీ

పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారంలో అండర్-17 బాలుర కబడ్డీ జాతీయస్థాయి పోటీలకు వేదికగా అన్ని ఏర్పాట్లు జోరుగా కొనసాగుతున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఈ ఏర్పాట్లను పరిశీలించి, ఇది జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు .



02


# కొత్తగూడెం సిటీ సవాల్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా

## కార్పొరేషన్ మేయర్ పదవిపై హేమాహేమీల కన్ను

### నగర ఎన్నికల సందడి షురూ.. ఎన్నికల కసరత్తులు మొదలు

గతంలో చేసిన ఓటర్ల జాబితాను సరిచూసుకోవాలని పోలింగ్ అధికారులు సిబ్బంది సూచించారు. జాబితాలోని వారు ఎవరైనా బదిలీపై వెళ్లారా, వెళ్తే వారి స్థానంలో కొత్తవారిని తీసుకోని కొత్త జాబితాను సిద్ధం చేయాలంటూ ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రావడంతో వాటిని సరిచేస్తున్నారు. ఈ క్రమంలో కొత్తగూడెం కార్పొరేషన్ కార్యాలయానికి వచ్చి వెళ్లే రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు, ఓటర్లతో సందడి నెలకొంది. కాగా ఈ నెల 10వ తేదీన ఓటర్లు, పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన తుది జాబితాను వెల్లడించను న్నట్లుగా తెలిసింది. అనంతరం ఎన్నికల నోటిఫికేషన్ ప్రకారం ఎన్నికలకు సంబంధించిన కార్యక్రమాలు మొదలవుతాయి. ఇదిలా ఉండగా రాజకీయ పార్టీల నాయకులు కూడా వేగంగా పావులు కదుపుతూ వార్డులు డివిజన్లలో వారి పార్టీ నుంచి ఎవరిని బరిలో నిలపాలని ఇప్పటినుంచే ఆలోచనలు ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ నేపథ్యంలో మున్సిపాలిటీలు, కార్పొరేషన్లో వార్డు, డివిజన్ల వారీగా బరిలో ఉండే అభ్యర్థులు సహచరులతో సమావేశాలు నిర్వహించి దిశా నిర్దేశం చేస్తున్నారు.



FOLLOW: @ANNTELUGU
7-1-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# భద్రాద్రిలో కార్పొరేషన్ ఎన్నికల సందడి!

- హడావుడి మొదలు మున్సిపాలిటీకి ఓటర్లు రాకపోకలు
- కొత్త ఓటర్ల జాబితా సిద్ధం చేసేందుకు కసరత్తు
- పాత ఓటర్ లిస్టులో తమ పేర్లను పరిశీలించుకుంటున్న ఓటర్లు
- ఎన్నికలపై ప్రధాన సెంటర్లలో చర్చ





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** పంచాయతీ ఎన్నికల సందడి ముగిసింది.. ఇక మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల పోరు మొదలైంది. కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో జిల్లాలోని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్కు, ఇల్లెందు, అశ్వారావుపేట మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగనున్నాయి. కొత్తగూడెం కార్పొ రేషన్ లో విలీనమైన పాల్వంచకు 20 ఏళ్ల తరువాత ఎన్నికలు జరగనున్నాయి. కాగా కొత్తగూడెంలో 29 డివిజన్లు, పాల్వంచ 27, సుజాతనగర్-4 డివిజన్లకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. దీంతో అధికారులు ఓటర్ల జాబితాను సిద్ధం చేసేందుకు కసరత్తు ప్రారంభించారు. ఇప్పటికే పాత ఓటర్ల జాబితాను సిద్ధం చేసి డిస్ప్లే చేయగా ఓటర్లంతా ఆ లిస్టును పరిశీలించుకొని తమ పేర్లు ఉన్నాయో లేవోనని పరిశీలించుకుంటున్నారు. గతంలో చేసిన ఓటర్ల జాబితాను సరిచూసుకోవాలని పోలింగ్ అధికారులు సిబ్బంది సూచించారు. జాబితాలోని వారు ఎవరైనా బదిలీపై వెళ్లారా, వెళ్తే వారి స్థానంలో కొత్తవారిని తీసుకోని కొత్త జాబితాను సిద్ధం చేయాలంటూ ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రావడంతో వాటిని సరిచేస్తున్నారు. ఈ క్రమంలో కొత్తగూడెం కార్పొరేషన్ కార్యాలయానికి వచ్చి వెళ్లే రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు, ఓటర్లతో సందడి నెలకొంది. కాగా ఈ నెల 10వ తేదీన ఓటర్లు, పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన తుది జాబితాను వెల్లడించనున్నట్లుగా తెలిసింది. అనంతరం ఎన్నికల నోటిఫికేషన్ ప్రకారం ఎన్నికలకు సంబంధించిన కార్యక్రమాలు మొదలవుతాయి. ఇదిలా ఉండగా రాజకీయ పార్టీల నాయకులు కూడా వేగంగా పావులు కదుపుతూ వార్డులు డివిజన్లలో వారి పార్టీ నుంచి ఎవరిని బరిలో నిలపాలని ఇప్పటినుంచే ఆలోచనలు ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ నేపథ్యంలో మున్సిపాలిటీలు, కార్పొరేషన్లో వార్డు, డివి జన్ల వారీగా బరిలో ఉండే అభ్యర్థులు సహచరులతో సమావేశాలు నిర్వహించి దిశా నిర్దేశం చేస్తున్నారు.

## ఏబీవీపీ రాష్ట్ర కార్య సమితి సభ్యులుగా చావా ప్రణీత్



**నేలకొండపల్లి, మహా:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర కమిటి సభ్యులు గా నేలకొండపల్లి మండలం లోని మోటాపురం గ్రామానికి చెందిన చావా ప్రణీత్ ను ఎన్నుకున్నారు. మూడు రోజుల పాటు శంషాబాద్ లో జరిగిన ఏబీవీపీ రాష్ట్ర 44 వ మహాసభలలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడు రావుల కృష్ణ ప్రకటించారు. రాష్ట్ర కార్య సమితి సభ్యులు గా చావా ప్రణీత్ ను ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రణీత్ మాట్లాడారు... రాష్ట్ర కార్య సమితి తీర్మానాలను అమలు చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయనున్నట్లు తెలిపారు. నాపై నమ్మకంతో రాష్ట్ర సమితిలో చోటు కల్పించినందుకు ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర కార్య సమితి ని బలోపేతం చేసేందుకు కార్యచరణ ను రాష్ట్ర కార్య సమితి ని బలోపేతం చేసేందుకు కార్యచరణ ను రూపొందించనున్నట్లు తెలిపారు. ప్రణీత్ ఎన్నిక పట్ల బీజేపీ నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, గల్లా సత్యనారాయణ, చావా కిరణ్, పాగర్తి సుధాకర్ లు హర్షం ప్రకటించారు.

## ఐటిసి, ప్రథం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

### జిల్లా కోఆర్డినేటర్ ఎన్ వెంకట్రావు



**జూలూరుపాడు, మహా:** ఐటీసీ, ప్రథం ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఎలక్ట్రిషన్, సోలార్, బ్యూటిషన్ రంగంలో ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు జిల్లా కోఆర్డినేటర్ ఎన్ వెంకట్రావు ఒక ప్రకటనలో తెలిపారు. 18 సంవత్సరాలు పైబడి 35 సంవత్సరాలలోపు ఉండి 8, 9, 10, ఐటిఐ, ఇంటర్, డిగ్రీ, డిప్లమా చదివిన నిరుద్యోగ యువతి, యువకులకు భద్రాచలం పట్టణంలో ఎలక్ట్రిషన్, సోలార్, బ్యూటీ పార్లర్, మెకానికల్, హోటల్ మేనేజ్మెంట్, నర్సింగ్ మొదలగు రంగాలలో ఉచిత శిక్షణ ఇచ్చి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ సమయంలో ఉచిత హాస్టల్, భోజన వసతి, స్టడీ మెటీరియల్స్, యూనిఫార్మ్, షూస్, బ్యాగ్స్ కూడా ఉచితంగా అందజేస్తామన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ జిరాక్స్ సర్టిఫైట్స్ తో భద్రాచలం శిక్షణ కేంద్రానికి రావాలని కోరారు. ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే జిల్లా కోఆర్డినేటర్ ఎన్ వెంకట్రావు 9177641543 నెంబర్ కి కాల్ చేసి సంప్రదించాలని ప్రకటనలో కోరారు.

## సిపిఐ శత సంబరాల సభకు తరలి రండి



**కారేపల్లి, మహా:** భారత గడ్డపై శతవసంతాలు పూర్తి చేసుకున్న బడుగు బలహీన వర్గాల ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి అన్నారు శతవసంతాల ముగింపు బహిరంగ సభ జనవరి 18వ తారీఖున జరుగుతున్న నేపథ్యంలో బహిరంగ సభ విజయవంతం చేయాలని కోరుతూ జిల్లా జాతీయ బృందం ఈరోజు కారేపల్లి మండలంలో కి చేరుకుంది చీమలపాడు గాదెపాడు మీదగా కారేపల్లి మండల కేంద్రానికి చేరుకుంది ఈ జాత ని ఉద్దేశించి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ 1925 కాన్పూర్లో ఆవిర్భవించింది నేటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ సిపిఐ నే అన్నారు పేదలు బడుగు బలహీన వర్గాలు అండగా నిలుస్తూ విద్యార్థి యువజన కార్మిక రైతు ప్రజా కళాకారులను సంఘాలను నిర్మించి ప్రజలను చైతన్యపరిచిన పార్టీ సిపిఐ ని అన్నారు లక్షలాది ఎకరాలు పేదలకు పంచి పోరాటాలకు అంకురార్పణ చేసిన పార్టీ సిపిఐ ని అన్నారు సంపద ప్రజలందరికీ సమానంగా పంచబడాలన్నదే సిపిఐ లక్ష్యమని సమ సమాజ స్థాపనకు ఎటువంటి త్యాగాలకైనా వెనకడుగు వేయని పార్టీ సిపిఐ అని అన్నారు జనవరి 18వ తేదీన ఖమ్మం నగరంలో జరిగే శతవసంతాల ముగింపు బహిరంగ సభకు 40 దేశాల నుండి విదేశీ ప్రతినిధులు 29 రాష్ట్రాల నుండి పార్టీ కార్యకర్తలు ఈ బహిరంగ సభలో పాల్గొంటారని అన్నారు కమ్యూనిస్టు పార్టీ సానుభూతిపరులు భారీగా తరలివచ్చి ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని వారు కోరారు ఈ జాతకు జమ్ముల జితేందర్ రెడ్డి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జిల్లా కార్యవర్గ సభ్యులు నరసింహారావు సీతామహాలక్ష్మి నాయకత్వం వహించగా ప్రజానాట్యమండలి బృందం ఆటపాటలతో ప్రజలను చైతన్య పరుస్తూ యాత్ర కారేపల్లి మండలంలో కొనసాగింది ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎర్రబాబు, లతా దేవి, జిల్లా కార్యవర్గ సభ్యులు రావి శివరామకృష్ణ, మండల కార్యదర్శి పాపినేని సత్యనారాయణ, జిల్లా సమితి సభ్యులు ఉంగరాల సుధాకర్, పుచ్చకాయల వెంకటేశ్వరరావు, రైతు సంఘం నాయకులు పుచ్చకాయల శ్రీనివాసరావు, మండల కార్యవర్గ సభ్యులు రాయల రామారావు, వీరు నాయక్, వెంకట్ రెడ్డి, సయ్యద్ జానీ పోతనబోయిన రవి అమిర్ జానీ, అనంతరామయ్య , దుద్దుకూరు వెంకటేశ్వరరావు ,బొమ్మగాని మహేష్ బాబు పాల్గొన్నారు,

మహా పత్రిక
ANN తెలుగు

# 10న ఓటరు తుది జాబితా

## ముసాయిదా ఓటరు జాబితాపై అభ్యంతరాలను లిఖితపూర్వకంగా సమర్పించాలి



### జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** మున్సిపాలిటీ ముసాయిదా ఓటరు జాబితాకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే రాజకీయ పార్టీలు లిఖితపూర్వకంగా నిర్ణీత గడువులోగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ కోరారు. మంగళవారం ఐడిఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ నాటికి ఓటరుగా నమోదు అయిన ప్రతి వ్యక్తిని ఎపిక్ కార్డులో పేర్కొన్న చిరునామా ఆధారంగా ఆయా డివిజన్‌లకు సంబంధించిన ఓటరు జాబితాలో చేర్చడం జరిగిందని తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితాకు సంబంధించి ఈ నెల 9వ తేదీ వరకు స్వీకరించే అభ్యంతరాలను పూర్తిగా పరిశీలించి పరిష్కరించిన అనంతరం 10వ తేదీన తుది ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలోని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు అశ్వరావుపేట, ఇల్లందు మున్సిపాలిటీల పరిధిలోని మొత్తం 106 వార్డులకు గాను 1,85,750 మంది ఓటర్లతో డ్రాఫ్ట్ ఓటరు జాబితాను సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. ఈ జాబితాలో పేరు చిరునామా వార్డు ఇతర వివరాల్లో ఏవైనా పొరపాట్లు లేదా అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారులు దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులకు వేర్వేరు వార్డుల్లో ఓట్లు నమోదై ఉండటంపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు వేర్వేరు వార్డుల్లో నమోదు అయి ఉంటే, సంబంధిత దరఖాస్తుల ఆధారంగా వాటిని సరిచేసే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ సుజాత, ఇల్లందు మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్, అశ్వరావుపేట మున్సిపల్ కమిషనర్ నాగరాజు, సిపిఎం తులసీరామ్, బిజెపి నోముల రమేష్, సిపిఐ శ్రీనివాస్, జే ఎస్ పి సందీప్, ఐ ఎన్ సి లక్ష్మణ్ అగర్వాల్, టిడిపి కళ్యాణ లక్ష్మపతి, బీఎస్పీ శంకరయ్య, ఏ ఏ పి రమేష్ తదితర రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్నికల విభాగ అధికారులు పాల్గొన్నారు.

# నూతన కమిటీ ఎన్నిక



**కారేపల్లి, మహా:** సింగరేణి మండల కేంద్రంలోని శ్రీ సీతారామ హెూటల్లో టి యు డబ్ల్యు జే (ఐ జే యు) సింగరేణి మండల కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఏపూరి లక్ష్మనారాయణ, ప్రధాన కార్యదర్శిగా కొత్తూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కొండపల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారిగా బానోత్ బాలు , సహాయ కార్యదర్శిగా తేళ్ల శ్రీనివాసరావు, లను సభ్యులు ఏకగ్రివంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మనారాయణ మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తామని, జర్నలిస్టుల సమస్యలపై నిరంతర పోరాటా లు చేస్తామని, సమస్యల సాధనే ప్రధాన ఎజెండాగా ముందుంటామన్నారు. కార్యక్రమంలో జర్నలిస్టులు కందుల ప్రసాదరావు, ముక్క వెంకటేశ్వర్లు, బాదావత్ రాము నాయక్, గుగులోతు శివ నాయక్ ,ధారావత్ కళ్యాణ్, కేతిమాల సురేష్, ఆదెర్ల నాగరాజు, పాల్గొన్నారు.



# ఉపాధి హామీ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి పని కల్పిస్తాం

## గ్రామసభలో తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయి) హామీ



**తల్లాడ, మహా:** తల్లాడ మేజర్ గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం కార్డుల లబ్ధిదారు లందరికీ పని కల్పించేందుకు చర్యలు తీసు కుంటామని తల్లాడ నూతన సర్పంచ్ పెరిక నాగేశ్వర రావు (చిన్నబ్బాయి) పేర్కొన్నారు. మంగ ళవారం తల్లాడలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలో 1872పైగా ఉపాధి హామీ కార్డుల లబ్ధిదారులు ఉన్నారని, వారందరికీ పని కల్పిస్తామని తెలిపారు. ఇప్పటివరకు 672లబ్ధిదారులే పనిచేస్తున్నారని తన దృష్టికి వచ్చిందని, మిగతా వారికి కూడా పని కల్పిస్తామన్నారు. అదేవిధంగా పంచాయ తీలో మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు సహకారం అందిస్తానన్నారు. వీధిలైట్లు, తాగునీరు, కోతుల నివారణ, డ్రైనేజీ తదితర సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నుండి వచ్చే నిధులతో పరిష్కరిస్తానని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని, గ్రామం అభివృద్ధి చెందుతుందని వెల్లడించారు. ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మరెడ్డి, ఈవో కృష్ణారావు, వార్డు మెంబర్లు, పాల్గొన్నారు.

# 18న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం రాక



**ఖమ్మం, మహా:** సిపిఐ శతాబ్ది ఉత్సవాలకు ముఖ్యమంత్రి రేవంత్ భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా జనవరి 18న జరిగే బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు ఎస్ఆర్అండ్ బీజీఎన్ ఆర్ కళాశాల మైదానంలో జరిగే బహిరంగ సభలో రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగిస్తారు.



## రోడ్డు భద్రతపై అవగాహన ఉండాలి: ఎస్ఐ రాజశేఖర్

**మహా, దుమ్ముగూడెం:** రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరి కి అవగాహన ఉండాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని దుమ్ముగూడెం ఎస్ ఐ కిన్నెర రాజశేఖర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని లక్ష్మనగరం జియో పెట్రోల్ బంక్ దగ్గర ప్రధాన రహదారిపై యువతకు రోడ్డు భద్రత ప్రమాదాలపై కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ..రహదారుల పై ప్రయాణం చేసేటప్పుడు ప్రతి ఒక్కరు నియమాలు పాటించడం వల్ల ప్రమాదాలకు గురి కాకుండా ఉంటారని, ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని అన్నారు. యువత ఉద్యోగ అవకాశాలు అందుపుచ్చుకోవాలని యువత కోసం పోలీస్ శాఖ తరపున సహకారం అందిస్తామని పోలీస్ శాఖ రిక్రూట్మెంట్లో రాణించాలని క్రీడల కొరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ములకపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన చేసిన క్రీడా మైదానాన్ని ఉపయోగించుకొని రాణించాలని సూచించారు.

## క్రైస్తవ పాస్టర్లకు ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలి

**టీసీసీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎం. డేవిడ్ సుదర్శనం**

**తల్లాడ, మహా:** సమాజంలో క్రైస్తవ పాస్టర్లకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషఫ్ ఎం. డేవిడ్ సుదర్శనం కోరారు. మంగళవారం కల్లూరులో ఆ సంఘం డివిజన్ స్థాయి సమావేశం పాస్టర్ రత్నాకర్, సుజాత సహకారంతో యుఏఎం చర్చిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సుదర్శనం మాట్లాడుతూ క్రైస్తవులకు ప్రభుత్వ సంక్షమం పథకాలు, స్మశాన వాటికలు, కమ్యూనిటీ హాల్, తదితర పథకాలను అర్హులైన పాస్టర్లకు అందించాలని కోరారు. అనంతరం ఆయన తోపాటు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం కిరణ్ కుమార్ చేతుల మీదుగా పాస్టర్లకు బ్యాగులను పంపిణీ చేశారు. టీసీసీ బాధ్యు లు దేవమందిరం, రాష్ట్ర సలహాదారు నిరీక్షణ రావు, రాష్ట్ర కన్వీనర్ డేవిడ్ పాల్, ఇస్సాకు, పేతురు తదితరులు పాల్గొన్నారు.



### భూమి ఆరోగ్య పరిరక్షణకు పర్యావరణ సంరక్షణకు

# బయోచార్ వినియోగం కీలకం



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** భూమి ఆరోగ్య పరిరక్షణకు, పర్యావరణ సంరక్షణకు బయోచార్ వినియోగం కీలకమని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. చుంచుపల్లి మండలం గరిమెళ్ళపాడు నర్సరీ ఆవరణలో ఆధునిక పర్యావరణహిత వ్యవసాయ పద్ధతులపై బయోచార్ వినియోగంపై మంగళవారం ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ తెలిపారు. మహారాష్ట్రకు చెందిన ప్రముఖ బయోచార్ నిపుణులు పరశురం కైలాస్ అఖరే ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమం జరిగిందన్నారు. జిల్లాలో విస్తారంగా లభ్యమయ్యే పత్తి కట్టెలు, మొక్కజొన్న చొప్ప వంటి పంట వ్యర్థాలను ఉపయోగించి తక్కువ ఖర్చుతో బయోచార్ తయారు చేసే విధానాన్ని ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా రైతులకు అవగాహన కల్పించినట్లుగా తెలిపారు. ప్రత్యేకంగా ఇనుముతో తయారుచేసిన పరికరంలో పంట అవశేషాలను నియంత్రిత ఉష్ణోగ్రత వద్ద కాల్చి నాణ్యమైన బయోచార్ ఉత్పత్తి చేసే విధానాన్ని నిపుణులు వివరించినట్లుగా పేర్కొన్నారు. అనంతరం తయారైన బయోచార్‌ను గోమూత్రం, ఆవు పేడ మిశ్రమంలో 15 రోజుల పాటు ఉంచి సక్రియం(యాక్టివేషన్) చేసి ఎరువుగా వినియోగించే విధానాన్ని వివరించారు. ఈ విధానం వల్ల నేలలో సూక్ష్మజీవుల సంఖ్య పెరిగి భూమి సారవంతత మెరుగుపడటంతో పాటు తేమ నిల్వ సామర్థ్యం గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. జిల్లాలో సుమారు రెండు లక్షల ఎకరాల విస్తీర్ణంలో పత్తి, మొక్కజొన్న వంటి ప్రధాన పంటలు సాగు అవుతున్నాయని తెలిపారు. పంట కోత అనంతరం రైతులు పత్తి కట్టెలు, మొక్కజొన్న చొప్పను పొలాల్లోనే కాల్చడం వల్ల నేలలోని విలువైన సూక్ష్మజీవులు పూర్తిగా నాశనం అవుతున్నాయని దీంతో పాటు సేంద్రియ పదార్థం దగ్ధమై భూమి సారవంతత గణనీయంగా తగ్గిపోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియ వాతావరణ కాలుష్యానికి కారణమవుతూ మానవ ఆరోగ్యానికి పర్యావరణానికి తీవ్రమైన హానిని కలిగిస్తోందన్నారు. ఇకపై ఏ రైతు పత్తి కట్టెను పొలాల్లో కాల్చకుండా బయోచార్ తయారీకి ఉపయోగించాలన్నారు. బయోచార్‌లో ఉన్న సూక్ష్మ రంధ్రాల కారణంగా పంటలకు నీరు పెట్టిన సమయంలో యూరియా తదితర పోషక ఎరువులు వృథ కాకుండా అందులోనే నిల్వ ఉంటాయని కలెక్టర్ తెలిపారు. ఈ పోషకాలు నెమ్మదిగా పంటలకు అందడంతో అధిక దిగుబడులు సాధించవచ్చని అన్నారు. బయోచార్‌ను నేల తల్లికి అర్పించినట్లయితే, నేల తల్లి మనకు మెరుగైన ఫలితాలను అందిస్తుందని కలెక్టర్ భావోద్వేగంగా వ్యాఖ్యానించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం వచ్చే ఈ విధానాన్ని రైతులు విస్తృతంగా అమలు చేయాలని సూచించారు. అదేవిధంగా బయోచార్ వినియోగం వ్యవసాయ రంగానికే పరిమితం కాకుండా డ్రైనేజీలు, పౌల్ట్రీ షెడ్లు, పశువుల శాలలు, చెత్త నిల్వ ప్రాంతాలు తదితర ప్రాంతాల్లో కూడా విస్తృతంగా ఉపయోగించవచ్చని తెలిపారు. దీని వల్ల దుర్వాసనలు తగ్గి గాలి పరిశుభ్రమవడంతో పాటు జీవన వాతావరణం మెరుగుపడుతుందని చెప్పారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజారోగ్యానికి కూడా బయోచార్ ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా బయోచార్‌ను పెద్ద ఎత్తున తయారు చేసి వినియోగించేందుకు రైతులు, స్వయం సహాయక సంఘాలు, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖలు, పంచాయతీ సమన్వయంతో ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. గ్రామ స్థాయిలో బయోచార్ యూనిట్లు ఏర్పాటు చేసి రైతులకు అవసరమైన శిక్షణ, సాంకేతిక సహకారం అందించే దిశగా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ విధంగా బయోచార్ వినియోగాన్ని ప్రోత్సహిస్తే రైతుల ఆదాయం పెరగడంతో పాటు జిల్లాలో సుస్థిరమైన, పర్యావరణహిత వ్యవసాయ విధానాలు మరింత బలోపేతం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, గ్రామ సర్పంచ్ వాడే రాములు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పద్మ, ఎన్ఎస్ఎస్ అధికారులు వేముల కామేశ్వరరావు, శ్రీదేవి, ఎన్సిసి ఇంచార్జ్ ధర్మ, అసిస్టెంట్ ప్రొఫెసర్లు రమేష్, రాంబాబు, బూర్గంపాడు, టేకులపల్లి, చంద్రుగొండ, పాల్వంచ, దుమ్ముగూడెం, జూలూరుపాడు, గుండాల మండలాల ఎంపీడీవోలు అధ్యాపకులు రాజ్ కుమార్, సూపర్డెంట్ విజయ్ ప్రసాద్, వార్డు మెంబర్లు, విద్యార్థులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలి

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న ఎస్హెచ్ఓలు, కోర్టు డ్యూటీ ఆఫీసర్లు, రైటర్లు, టెక్ టీం ఆపరేటర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ పాత కేసుల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు తమ అధికారులకు తెలియజేస్తూ ఉండాలని సూచించారు. ఏవైనా సందేహాలు తలెత్తితే డీసిఆర్బీ అధికారులకు తెలియజేసి వాటిని నివృత్తి చేసుకోవాలని తెలిపారు. కేసు నమోదయినప్పటి నుండి పరిష్కారం అయ్యే వరకు ప్రతీ విషయాన్ని ఆన్లైన్లో పొందుపరిచాలని టెక్ టీం ఆపరేటర్లకు సూచించారు. ఆన్లైన్లో పొందుపరిచే క్రమంలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే ఐటీ సెల్ సహకారం తీసుకోవాలని అన్నారు. 5 ఎస్ అమలులో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని కేసులకు సంభందించిన ఫైళ్ళను క్రమపద్ధతిలో అమర్చుకోవాలని సూచించారు. నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేసి బాధితులకు న్యాయం చేకూర్చడంలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ రాము, ఇల్లందు ఇన్స్పెక్టర్ సురేష్, 3టౌన్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్, సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్, ఫింగర్ ప్రింట్స్ సీఐ అశోక్, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.





## 6 వ వార్డు మెంబర్ గా అమర్లపుడి తిరుపతిరావు ప్రమాణ స్వీకారం

**తల్లాడ, జనవరి, 6 (మహా ):** తల్లాడ మేజర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా ఆరో వార్డు నుండి పోటీ చేసిన అమర్లపూడి తిరుపతిరావు (వెంకటేష్) విజయం సాధించారు.ఈ సందర్భంగా ఆయనను గ్రామ సభలో సర్పంచ్ పెరికె నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మరెడ్డి మరియు ఈవో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ జానీ, షేక్ మెహరాజ్ ఆధ్వర్యంలో ఆయనను శాలువాలు పూలమాలతో సన్మానించి సత్కరించారు.వార్డు మెంబర్ గా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి విజయ సాధించడం సంతోషకరమన్నారు. ప్రజలందరికీ మంచి పాలన అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ జానీ, మెహారాజ్,రాంబాబు, నాగరాజు, గోపి, వెంకీ, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

**పినపాక,మహా:** మండల పరిధి ఏడుల్లా బయ్యారం ఎక్స్ రోడ్ నందు గల ఎక్స్ లెంట్ భాష హైస్కూల్లో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు- 2026 సందర్భంగా ఆర్టిఏ భద్రాచలం యూనిట్ కార్యాలయం ఆధ్వర్యంలో మంగళవారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఉమర్ ఫరూక్ విద్యార్థినీ విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ కచ్చితంగా ధరించాలని, కారు మరియు ఇతర వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థుల చేత రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ విద్యాసంస్థల చైర్మన్ యూసఫ్ షరీఫ్, డైరెక్టర్లు ఖాదర్ షరీఫ్, యాకూబ్ షరీఫ్, నర్సారెడ్డి, నరేంద్ర మరియు ప్రిన్సిపాల్ సురేష్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# సామాజిక సేవలతోనే గుర్తింపు

- కొత్తగూడెం డి.ఎస్.పి రహమాన్
- ప్రతి ఒక్కరు సేవ గుణం అలవర్చుకోవాలి
- రాష్ట్ర ఆర్గనైజర్ మహమ్మద్ రియాజ్
- నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** సామాజిక సేవలతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ అన్నారు. మంగళవారం కొత్తగూడెం డిఎస్పీ కార్యాలయంలో డి.ఎస్.పి రహమాన్ చేతుల మీదుగా నూతన సంవత్సర 2006 ‹సమాచార హక్కు సంరక్షణ చట్టం-2005› క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డీఎస్పీ రెహమాన్ మాట్లాడుతూ ప్రతి మనిషి సేవకులం అలవర్చుకోవాలన్నారు. సమాచార హక్కు సంరక్షణ చట్టం ఆధ్వర్యంలో మంచి కార్యక్రమాలు నిర్వహించి ప్రజల అభిమానం చురగొనాలని పేర్కొన్నారు. సమాచార హక్కు సంరక్షణ చట్టం పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ పనుల్లో పారదర్శకతకు ఈ చట్టం ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. సామాన్య పౌరులకు చట్టం పట్ల అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజర్ మహమ్మద్ రియాజ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవాగుణం అలవర్చుకోవాలని అన్నారు. సమాచార హక్కు సంరక్షణ చట్టం-2005 నిబంధనల ప్రకారం దరఖాస్తుదారులకు సకాలంలో సమాచారం అందించేలా అధికారులు బాధ్యత వహించాలని కోరారు. పారదర్శక పాలన కోసం తమ కమిటీ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బండి రాజ్ గౌడ్, ఎస్.కే. పాష, చింతల చెరువు గిరోషం, గోపాల్ రావు తదితరులతో పాటు పలువురు ప్రభుత్వ అధికారులు, సమాచార హక్కు సంరక్షణ చట్టం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులదే కీలకపాత్ర



**ఖమ్మం , మహా:** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులకు కీలకపాత్ర ఉంటుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి 65 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులను గ్రేడ్ 4 పంచాయతీ కార్యదర్శులుగా నియామకం చేస్తూ ఉత్తర్వుల ప్రతులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు కీలకపాత్ర పోషిస్తారని అన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ, గ్రామాలలో పచ్చదనం పెంపుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని, గ్రామ పంచాయతీలలో పన్నుల వసూలు, ప్రజలకు మెరుగైన వసతుల కల్పన, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి బాధ్యతలు పంచాయతీ కార్యదర్శులకు ఉంటాయని, ప్రతి ఒక్కరు మరింత బాధ్యతగా తమ విధులను నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు జి. శ్రీనివాసరావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పుష్కలంగా యూరియా

**ఖమ్మం,మహా:** జిల్లాలో యూరియా స్టాక్ పై దుష్ప్రచారాలను రైతులు నమ్మవద్దని, జిల్లాలో యాసంగి సాగుకు అవసరమైన మేర స్టాక్ పుష్కలంగా అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేసేందుకు అన్ని మండలాల్లో సమగ్ర చర్యలు చేపట్టామని, మార్క్ ఫెడ్ ద్వారా యూరియా నిల్వలను ప్యాక్స్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు), ప్రైవేట్ డీలర్ల వద్ద అందుబాటులో ఉంచి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో 11 వేల 817 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, ఇప్పటివరకు రైతులకు 25 వేల 773 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్లు కలెక్టర్ తెలిపారు. లిప్రతి మండలంలో సొసైటీలు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా నిల్వలను అందుబాటులో ఉంచడమే కాకుండా, సకాలంలో సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. యూరియా పంపిణీ సంబంధిత అంశాలలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, జిల్లా యంత్రాగం, జిల్లా



వ్యవసాయశాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షస్తోందని, ఎటువంటి సమస్యలు ఉన్నా, మీ మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి దృష్టికి తీసుకుని రావాలని జిల్లా కలెక్టర్ రైతులకు సూచించారు.

# ప్రీ ప్రైమరీ తరగతులు సక్రమంగా నిర్వహించాలి: నాగరాజు శేఖర్

**పినపాక, మహా:** పినపాక మండలంలోని సింగిరెడ్డిపల్లి యూపీ స్కూలును మంగళవారం టీ ఎస్ ఎస్ ఏ జిల్లా సెక్టోరియల్ బృందం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ స్కూలులో నూతనంగా నిర్వహిస్తున్న ప్రీ ప్రైమరీ తరగతులను పరిశీలించారు. ఆటపాటల ద్వారా బాల బాలికలకు నేర్పిస్తున్న అంశాలను జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి నాగరాజు శేఖర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందజేస్తున్న ప్లే మెటీరియల్ సందర్భానుసారంగా ఉపయోగించి చిన్నారులలో నైపుణ్యాన్ని పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం చిన్నారులకు ఏకరూప దుస్తులను సర్పంచ్ ముక్తేశ్వరరావు చేతుల మీదుగా



పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్. సతీష్ కుమార్, సీఎంఓ సైదులు, ప్రధానోపాధ్యాయుడు పవన్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పేరు ట్యాగ్ లైన్ సూచించండి

## 4 వేల రూపాయల బహుమతి గెలుచుకోండి: అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

**ఖమ్మం,మహా:** వెలుగుమట్ల అర్బన్ పార్క్ కు కొత్త పేరు, ట్యాగ్ లైన్ సూచించి, నాలుగు వేల రూపాయల బహుమతి గెలుచుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ తో కలిసి వెలుగుమట్ల అర్బన్ పార్క్ పబ్లిక్ కాంపిటీషన్ గోడప్రతిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ వెలుగుమట్ల అర్బన్ పార్క్కు కొత్త పేరు, ట్యాగ్ లైన్, అధికారిక లోగో తయారు చేయాలని అటవీ శాఖ నిర్ణయించిందని, ఇందులో భాగంగా పబ్లిక్ కాంపిటీషన్ చేపడుతున్నట్లు తెలిపారు. జనవరి 10 నుంచి జనవరి 20 వరకు పబ్లిక్ కాంపిటీషన్ ఉంటుందని, ఆసక్తి గలవారు వెలుగుమట్ల అర్బన్ పార్క్కు కొత్త పేరు ట్యాగ్ లైన్ సూచించాలని, విజేతలకు 4 వేల రూపాయల బహుమతి లభిస్తుందని అన్నారు. అలాగే వెలుగుమట్ల అర్బన్ పార్క్ కొత్త అధికారిక లోగో డిజైన్ చేసే వారికి కూడా 4 వేల రూపాయలు బహుమతి ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ దీక్ష రైనా, ఎఫ్డివో మంజుల, తహసీల్దార్లు, ఫారెస్ట్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# పిఆర్టియు డైరీని ఆవిష్కరించిన అదనపు కలెక్టర్ శ్రీజ

**ఖమ్మం,మహా:** పి ఆర్ టి యు నూతన సంవత్సర డైరీని ఐడిఓసిలో అడిషనల్ కలెక్టర్ శ్రీజ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంచాలని విద్యార్థులలో ఆలోచన శక్తులు



పెంచాలని ప్రభుత్వ పాఠశాలకు వచ్చే బడుగు బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించి భావితరాలకు ఆదర్శంగా నిలవాలని కోరారు . ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు , నాయకులు హుస్సేన్ కుమార్ , శాంతా రెడ్డి , శ్రీనివాస చారి , రవికిరణ్ , సోమల రమణ , వినోద్ , లింగం సతీష్ తదితరులు .పాల్గొన్నారు.

# బీజేపీ నాయకుల కృషి తో స్కూల్ మరియు కళాశాల వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు

**ఖమ్మం, మహా:** ఖమ్మం 1 టౌన్ ఏరియా 23 ఒ 24 డివిజన్ ల అనుసంధానంగా ఉన్న ఏ యస్ ఆర్ జూనియర్ కళాశాల ముందర తరచు విద్యార్థులు ప్రమాదలకు గురి అవటం వలన మునిసిపల్ కమీషనర్ కి వినతి పత్రం ఇవ్వగా వారు స్పందించి మంగళవారం స్పీడ్ బ్రేకర్ లను ఏర్పాటు చేయటం జరిగింది . అలాగే స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు కోసం వచ్చిన మున్సిపల్ సిబ్బందికి



సహాయ సహకారాలు అందించారు . ఈసందర్భంగా భారతీయ జనతా పార్టీ 1వ పట్టణ కమిటీ నుండి ఖమ్మం మునిసిపల్ కమీషనర్ శ్రీ అభిషేక్అగస్త్య కు ప్రత్యేక ధన్యవాదములు తెలుపటం జరిగింది .

# కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

## చైనా మాంజా విక్రయించిన, వినియోగించిన చర్యలు

## ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం, మహా:** కోడి పందేలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని.. చట్టాన్ని ఉల్లంఘించి ఎవరైనా కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ హెచ్చరించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందేలు జరగకుండా తీసుకుంటున్న చర్యలలో భాగంగా గతంలో కోడిపందేలు, పేకాట స్థావరాలు నిర్వహించిన వారిని బైండోవర్ చేయాలని, అదేవిదంగా కౌన్సిలింగ్ నిర్వహించాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. టాస్క్ ఫోర్స్, నిఘా విభాగాలు ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి కోడిపందాలను కట్టడి చేయాలని ఆదేశించారు.




### చైనా మాంజా విక్రయించిన, వినియోగించిన చర్యలు

పక్షులతో పాటు, ప్రజలకు ప్రమాదకరంగా మారిన చైనా మాంజాను ఎవరైనా విక్రయించిన, వినియోగించిన వారి పట్ల కఠినంగా వ్యవహారిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. సంక్రాతి పండుగ సమిపిస్తున్న వేళ యువత గాలి పటాలను ఎగురవేసేందుకు సిద్ధమవుతున్న తరుణంలో యువత అధికంగా చైనా మాంజా ఉపయోగించి గాలి పటాలను ఎగుర వేయడం ఆసక్తి కనబరుస్తారు. కాని యువత వినియోగించే చైనా మాంజా ( సింథటిక్ దారం, గాజు పొడి) చాలా ప్రమాదకమని, ఈ దారాన్ని ఉపయోగించడం ద్వారా పక్షుల గొంతు, రెక్కలు తెగిపోవడం, మనుషులకు గాయాలు కావడం జరుగుతుంది. ఎవరైనా చైనా మాంజా విక్రయించిన వినియోగించిన జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు. చట్టవిరుద్ధమైన చైనా మాంజా నియంత్రణ కై ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎవరైనా చైనా మాంజా విక్రయాలకు పాల్పడితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.



## రంగమ్మ కుటుంబానికి ఐదు వేల రూపాయలు

### పంచాయతీ రాజ్ ఏఈ నూనావత్ అశోక్ కుమార్ అందజేత

**కారేపల్లి, మహా:** సింగరేణి మండల పరిధిలోని గంగారం తండాలో అనారోగ్యంతో మృతి చెందిన నునావత్ రంగమ్మ కుటుంబానికి, పిఆర్ ఏఈ అశోక్ అండగా నిలిచారు.కుటుంబ అవసరాల కోసం ఐదు వేల రూపాయలను వితరణగా అందజేశారు.తన తండ్రి గారైన కీర్తిశేషులు నునావత్ మోతిలాల్ జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు చేపడుతున్న తన కుమారుడు పంచాయతీరాజ్ ఏఈ అశోక్ కుమార్ ను గ్రామస్తులు అభినందించారు.అదేవిధంగా కష్టాల్లో ఉండే కుటుంబాలకు అండగా నిలవాలని కోరారు.

## ఇండ్లను పరిశీలించిన సర్పంచ్ వీరస్వామి



**కారేపల్లి, మహా:** సింగరేణి మండల పరిధిలోని రేగులగూడెం గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను సర్పంచ్ ఈసం మోతీవీరస్వామి, జిల్లా కాంగ్రెసు నాయకులు అడ్డగొడ ఐలయ్యలు మంగళవారం పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడారు. ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. బిల్లు చెల్లింపులో ఎలాంటి ఇబ్బందులు ఉన్న తెలియజేయాలని కోరారు. సమస్యలను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ దృష్టికి తీసుకవెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామపంచాయతీలో పేదలు బాధపడాల్సిన అవసరం లేదని, అర్హులుంటే వారికిఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు ఎమ్మెల్లే హామి ఇచ్చారన్నారు. ఈకార్ర్యక్రమంలో గ్రామస్తులు బొర్ర స్వామి, ఇర్ప నర్సింహరావు, చేవుల భద్రయ్య, నల్లబోతు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సురక్షతమైన మంచినీరు అందించడమే లక్ష్యం సర్పంచ్ రంజిత్

**కారేపల్లి, మహా:** సింగరేణి మండల పరిధిలోని గాదెపాడులో వేసవీ త్రాగునీటి ఎద్దటి నివారణకు ముందస్తు చర్యలు చేపట్టుతున్నట్లు సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ తెలిపారు. మంగళవారం గాదెపాడులో మంచినీటి సరఫరా పైప్ లైన్ నిర్మాణ పనులు సర్పంచ్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలో సమస్యలపై దృష్టి పెట్టి వాటి పరిష్కారంకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రజలకు తన నిత్యం అందుబాటులో ఉంటూ సేవ చేస్తానన్నారు.





## కేటీఆర్ జిల్లా పర్యటనను జయప్రదం చేయండి

**కారేపల్లి, మహా:** నేడు ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరగబోయే బిఆర్ఎస్ పార్టీ తరుపున గెలిచిన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యుల ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొనడానికి వస్తున్న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు,తెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు భూక్య చందు నాయక్ కోరారు.మండల కేంద్రంలో మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ వైరా నియోజకవర్గానికి పార్టీ బాధ్యులు లేకపోయినా గ్రామస్థాయిలోని కార్యకర్తలు మనోధైర్యం కోల్పోకుండా ఎన్నికల్లో నిలిచి గెలిచిన వారికి కేటీఆర్ అండగా ఉంటారని తెలిపారు.పార్టీ అభిమానులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.క్షత్రస్థాయిలో బలమైన కార్యకర్తలను, ఉద్యమ నాయకులను కలిగి ఉన్న పార్టీ బిఆర్ఎస్ అని ఆయన తెలిపారు.

మహా పత్రిక
ANN తెలుగు



# విద్యుత్ వినియోగదారులకు అవగాహన కార్యక్రమం

## ప్రజా బాటలో జిల్లా విద్యుత్ శాఖ అధికారి మహేందర్

**జూలూరుపాడు, మహా:** ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా జిల్లా విద్యుత్ శాఖ అధికారి మహేందర్ మండల కేంద్రంలోని రైతులకు, గృహ వినియోగదారులకు విద్యుత్ ప్రమాదాలపై మంగళవారం అవగాహన కల్పించారు. ఆయన రైతులతో మాట్లాడుతూ విద్యుత్ మోటార్లకు_పాసిటర్లు వాడటం వలన మోటర్లు, ట్రాన్స్ఫార్మర్లు కాలిపోవని తెలిపారు. రైతులందరూ తప్పనిసరిగా_పాసిటర్లు వాడాలని సూచించారు. తద్వారా నాణ్యమైన విద్యుత్ పొందగలుగుతారని అన్నారు. అందరూ స్టార్టర్ బాక్సుల దగ్గర ఎర్త్ వైర్లు పెట్టించుకోవాలన్నారు. విద్యుత్ సమస్యలు ఏవైనా ఉంటే సంబంధిత విద్యుత్ శాఖ అధికారుల ద్వారా పరిష్కరించుకోవాలని కోరారు. విద్యుత్ వినియోగదారులంతా నాణ్యమైన కేబుల్ వైర్లను వాడాలని తెలిపారు. గృహ వినియోగదారులంతా ఎంసీబీలు, ఎర్త్ వైరు వాడడం వలన ప్రమాదాల బారి నుండి రక్షించుకోవచ్చు అని తెలిపారు. గ్రామంలో ఇల్లు మీద నుంచి కరెంటు వైర్లు ఉన్నట్లయితే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడి రవికుమార్, ఏఈ ప్రవీణ్ ఎల్ఐ భాస్కర్ తోపాటు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ




**జూలూరుపాడు, మహా:** నేషనల్ రోడ్ సేఫ్టీ మంత్ లో భాగంగా భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశానుసారం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుండి సాయిబాబా ఆలయం వరకు ప్రధాన రహదారి గుండా ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా వాహనదారులతో సీఐ మాట్లాడుతూ ఇంటి నుండి మోటార్ సైకిల్ వాహనాలతో బయటకు వెళ్లేటప్పుడు ప్రతి ఒక్కరూ తప్పకుండా హెల్మెట్ ధరించి ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలను నడపాలని కోరారు. అదేవిధంగా కార్లు లో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. వాహనాలను నడిపే అప్పుడు రోడ్డు సిగ్నల్స్ ను అనుకరిస్తూ, ఆచరిస్తూ పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బాదావత్ రవి, ఏఎస్ఐ గజ్జల శ్రీనివాసరావు, పోలీస్ సిబ్బందితోపాటు, వాహనదారులు పాల్గొన్నారు.





# కబడ్డీ కబడ్డీ కబడ్డీ

## నేడు అండర్-17 బాలుర కబడ్డీ జాతీయస్థాయి పోటీలు ప్రారంభం

## హాజరు కానున్న మంత్రులు వాకటి శ్రీ హరి,సీతక్క, ఎమ్మెల్యే పాయం





**పినపాక, మహా:** పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారంలో అండర్-17 బాలుర కబడ్డీ జాతీయస్థాయి పోటీలకు వేదికగా అన్ని ఏర్పాట్లు జోరుగా కొనసాగుతున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఈ ఏర్పాట్లను పరిశీలించి, ఇది జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు . ఈ పోటీలు పినపాక మండలానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురానున్నాయి. పోటీలు జనవరి 7 నుంచి 11 వరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరగనున్నాయి . గతంలో ఇక్కడే నవంబర్ 8,9,10 తేదీల్లో రాష్ట్రస్థాయి అండర్-17 బాలబాలికల కబడ్డీ పోటీలు విజయవంతంగా నిర్వహించారు . యువత సోషల్ మీడియాలో ఃమన గ్రామం, మన క్రీడలు, మన బాధ్యతః అనే ట్యాగ్‌తో ప్రచారం చేస్తోంది. కలెక్టర్ అధికారులందరినీ సహకరించాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు . రాష్ట్రవ్యాప్తంగా కబడ్డీ ప్రేమికులను ఆహ్వానించారు . ఈ క్రీడలు జిల్లా, మండలానికి గొప్ప పేరు తెచ్చిపెడతాయి.

